మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 22-11-2025 | సంపుటి : 14 | సంచిక :166 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 22-11-2025 | Volume :14 | Issue:166 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## రేవంత్ సర్కార్ బంపర్ ఆఫర్

# వారికి ప్రత్యేక స్థలం



**హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఈశాన్య రాష్ట్రాల కోసం ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా కేటాయిస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో తెలంగాణ స్నేహ సంబంధాలను మరింత బలపరచాలని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డి చెప్పారు, "నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్" సంస్కృతుల సంగమం, సమృద్ధికి సోపానం పేరుతో నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొన్న ప్రతినిధులకు, ప్రతి ఈశాన్య రాష్ట్రం తమ సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కేంద్రం దేశంలోని మొట్టమొదటి నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రంగా, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయబడనుంది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాయకత్వం వహించాలని రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు. ఈ కేంద్రం అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర వంటి రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్లో సాంస్కృతిక వారధి లాంటిది అవుతుంది.ఈ కేంద్రం ద్వారా విద్యార్థులు, వృత్తి నిపుణులు హాస్టల్ సౌకర్యాలను పొందగలుగుతారు. అలాగే, ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక కళలు, చేతివృత్తులు, సంస్కృతులను ప్రదర్శించడానికి, మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రత్యేక వేదికలు అందుబాటులో ఉంటాయి. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రత్యేక విభాగాలు కూడా ఏర్పాటు చేయబడతాయి. ఈ విధంగా, కేంద్రం ఈశాన్య రాష్ట్రాల నిరంతర సహకారానికి బలమైన వేదికగా నిలుస్తుంది. "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" అనే నినాదాన్ని ఈ కేంద్రం ద్వారా కూడా ప్రదర్శించవచ్చని రేవంత్ రెడ్డి తెలిపారు.అంతేకాక, తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖతో పాటు 8 రాష్ట్రాలతో సమిష్టిగా పని చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. త్రిపురాకు చెందిన జిష్ణు దేవ్ వర్మ తెలంగాణ గవర్నర్గా, తెలంగాణకు చెందిన ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్గా వ్యవహరించడం, ఈ రెండు ప్రాంతాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు, హైదరాబాద్ ఇప్పటికే ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, స్టార్టప్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు తెలంగాణ రెండో ఇల్లు లాంటిదే అవుతుంది.ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు సంవత్సరాల పూర్తి అయ్యే సందర్భంలో డిసెంబర్ 8, 9 తేదీలలో హైదరాబాద్లో "తెలంగాణ రైజింగ్ 2047" గ్లోబల్ సమ్మిట్ నిర్వహించబడుతుంది. సమ్మిట్లో నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్ ప్రతినిధులు తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్యాలను దేశంలోని ప్రతి ప్రాంతానికి చేరుస్తూ సహకరించాలనే అభ్యర్థన చేశారు.

## గ్రూప్-2 ఎగ్జామ్ రివ్యూ:

"ఆరేళ్లుగా మా ఉద్యోగాలు చేస్తున్నాం. ఇప్పుడు మళ్లీ రీవాల్యుయేషన్, కొత్త సెలక్షన్ లిస్ట్ అంటే ఎలా?" అని ఒక డిప్యూటీ తహసీల్దారు, హైదరాబాదులో పని చేస్తున్న వ్యక్తి, ప్రశ్నించారు. ఆయన వివరాలను వెల్లడించడానికి ఇష్టపడలేదు. తెలంగాణలో 2015-16లో నిర్వహించిన గ్రూప్-2 నోటిఫికేషన్పై పదేళ్ల తర్వాత మళ్లీ వివాదం మొదలైంది. రాత పరీక్ష తర్వాత విడుదలైన ఫలితాలపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పులో, "జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలి. ఆ ప్రకారం అర్హులైన అభ్యర్థులను గుర్తించి, ఎనిమిది వారాల్లో సెలక్షన్ ప్రక్రియ పూర్తి చేయాలి" అని స్పష్టంగా పేర్కొంది.అయితే, ఆ రాత పరీక్ష ఫలితాలను టీజీపీఎస్సీ (అప్పటి టీఎస్పీఎస్సీ) ఆరేళ్ల క్రితం ప్రకటించగా, ఎంపికైన అభ్యర్థులు అప్పటినుండి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. టీజీపీఎస్సీ ఈ వివాదంపై ఇంకా అధికారిక స్పందన ఇవ్వలేదు.గ్రూప్-2 పరీక్షలో 7,89,985 మంది దరఖాస్తులు చేసారు, అందులో 5.2 లక్షల మంది మాత్రమే పరీక్ష రాశారు. పరీక్ష జవాబు పత్రాలు మూడు భాగాలుగా ఉన్నాయి. పార్ట్-ఏలో అభ్యర్థి వ్యక్తిగత వివరాలు, పార్ట్-బీలో 150 ప్రశ్నలకు బబ్లింగ్ చేసాల్సిన జవాబులు, మరియు పార్ట్-సీలో అభ్యర్థి పేరు, సంతకం నమోదు చేయాలి. పేపర్-1 కోసం బుక్లెట్ కోడ్స్ మరియు ఓఎంఆర్ షీట్లలో తేడాలు గుర్తించబడినట్లు టీజీపీఎస్సీ గుర్తించింది. ఈ నేపథ్యంలో టెక్నికల్ కమిటీని నియమించి 2017లో నివేదిక ఇచ్చారు. కమిటీ తెలిపింది, పార్ట్-ఏలో వైట్నర్, ఎరేజర్ వాడడం మన్నించదగినది, కానీ పార్ట్-బీలో వాడితే మూల్యాంకనం చేయరాదు.హైకోర్టు ఆదేశాల ప్రకారం, టీజీపీఎస్సీ కొన్ని వైట్నర్, తుడిచివేతలు ఉన్న జవాబు పత్రాలను పరిగణలోకి తీసుకున్నట్లుగా గుర్తించబడింది. అందువల్ల ఆరుగురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. కొందరు అభ్యర్థులు "మాకు అన్యాయం జరిగింది" అని తెలిపారు. టీజీపీఎస్సీ వాదన ప్రకారం, ఆప్టికల్ స్కానింగ్ విధానం ద్వారా జవాబు పత్రాలను ఆటోమేటిక్గా పక్కన పెట్టే అవకాశం ఉంది. అయితే, ఆరేళ్ల క్రితమైన పేపర్లను మళ్లీ స్కాన్ చేసి రీవాల్యుయేషన్ చేయడం పెద్ద సవాలుగా ఉంటుంది. నాలుగు సబ్జెక్టుల కోసం సుమారు 20 లక్షల ఓఎంఆర్ షీట్లు ఉన్నాయి.ఒక డిప్యూటీ తహసీల్దారు, "ఎవరైతే సరైన విధంగా మార్కులు తెచ్చుకున్నారు, ర్యాంకులు పొందారు, వారిని మళ్లీ రీవాల్యుయేషన్ చేయడం అవసరమేనా?" అని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయడం టీజీపీఎస్సీకి సవాలు, కానీ ఆ ఉత్తర్వులను పాటించకపోవడం చట్ట విరుద్ధం అని స్పష్టమైంది.

## మహిళలకు చీరల పండుగ



**హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగల వాతావరణంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తొలి విడత గ్రామీణ ప్రాంతాల మహిళలకు, తరువాతి విడత పట్టణ ప్రాంతాల మహిళలకు చీరలు అందజేయబడతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం, ఈ కార్యక్రమాన్ని ప్రతీ నియోజకవర్గంలో ఘనంగా, అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ప్రజలందరికీ పథకం గురించి పూర్తి అవగాహన కలుగుతుంది.చీరల పంపిణీ ప్రక్రియలో పెన్షనర్ల ఫేషియల్ రికగ్నిజేషన్ యాప్ వినియోగిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. మహిళా సంఘాల సభ్యుల ఆధార్ నంబర్ నమోదు చేసి, చీరలను అందజేస్తున్నారు. చీరలను స్వీకరించే సమయంలో వారి ఫోటోలను కూడా రికార్డ్ చేయడం తప్పనిసరి. రాష్ట్రవ్యాప్తంగా కోటిమంది మహిళలకు లబ్ధి చేకూర్చడానికి, ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఇందిరమ్మ చీరలు పొందడానికి మహిళల వయసు కనీసం 18 సంవత్సరాలు ఉండాలి. ఆధార్ కార్డు ప్రమాణంగా తీసుకుని మాత్రమే చీరలను అందజేయడం జరుగుతుంది. మహిళా సంఘాలకు చెందినవారికి మొదట ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ, సభ్యత్వం నమోదు చేసిన తర్వాత ఇతర మహిళలకు కూడా చీరలు అందిస్తారు. ప్రతి మండలంలో సబ్ కలెక్టర్ మరియు ఆర్డీవోలు పథకం పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించినట్లుగా, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు చీరలు అందించడమే లక్ష్యం.ప్రతీ జిల్లా, మండల కేంద్రాలలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్ణయించిన గడువులో విడతలవారీగా చీరల పంపిణీ పూర్తి చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి మార్చి 8 వరకు చీరలు పంపిణీ చేయబడతాయి. రేషన్ కార్డు అవసరం లేదు ఆధార్ కార్డు ఆధారంగా మాత్రమే చీరలు అందజేయబడతాయి. చీరలు పొందడానికి మహిళా సంఘాల సభ్యత్వం కలిగి ఉండడం తప్పనిసరి.

## జేఎన్టీయూ విద్యార్థుల ప్రతిభ

# దేశానికి గర్వకారణం



**హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్: జేఎన్టీయూ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకీలక వ్యాఖ్యలు చేశారు. జేఎన్టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. నుంచి , నుంచి వరకు విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలి:

రామచంద్రరావు



**హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. ప్రజల ఆలోచనా స్వదేశీ వస్తువులని వినియోగించేలా ఉండాలని కోరారు. భారతదేశం ఇతర దేశాల వస్తువుల మీద ఆధారపడకూడదని ఆత్మనిర్భర్ భారత్కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఇవాళ( శుక్రవారం) హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ వర్క్షాప్ నిర్వహించారు. ఈ వర్క్షాప్లో రామచంద్రరావు, బీజేపీ నేతలు చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు.

2 లో

## సబిత అనుచరులపై కవిత ఆరోపణ

**హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజక వర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువుల ను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించు కోవడం లేదని ఆమె అన్నారు. మహేశ్వ రంలోని రావిర్యాల, మంత్రాల చెరువు లలో సబితా ఇంద్రా రెడ్డి అనుచరులు కబ్జాలకు పాల్పడుతు న్నారని, కానీ హైడ్రా ఎందుకు చర్యలు తీసుకో వడం లేదో చెప్పాలని ఆమె నిలదీశారు. ము న్ముందు ఈ కబ్జాలకు సంబంధించి పూర్తి వివరాలను హైడ్రాకు సమర్పిస్తామని, వారు ఏం చర్యలు తీసుకుంటారో చూస్తామని అన్నారు. హైడ్రా



ప్రత్యేకంగా సర్టిఫైడ్ ఏజెన్సీగా ఉండాలని ఆమె అభిప్రాయ పడ్డారు. కబ్జాలకు సంబంధించిన వివరాలను హైడ్రాకు ఇస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వెళతారేమోనని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తనకు తెలిసిందని ఆమె అన్నారు.

## ఏ తప్పూ చేయలేదు.. లైడిటెక్టర్ టెస్ట్కి రెడీ:

**హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్ను విచారించేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తన ప్రాసిక్యూషన్కు గవర్నర్ అనుమతిపై కేటీఆర్ స్పందించారు. ఈరోజు (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని.. చేసుకుపోనివ్వండన్నారు. ఫార్ములా ఈ రేసింగ్లో తాను ఏ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై లై డిటెక్టర్ టెస్ట్కు కూడా తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. తాము మళ్ళీ ప్రభుత్వంలోకి వస్తామని.. అన్ని లెక్కలు తేలుస్తామన్నారు. తనను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని.. అరెస్ట్ జరగదని ధీమా వ్యక్తం చేశారు. అందులో ఏమీ లేదని రేవంత్కు కూడా తెలుసన్నారు. దానం నాగేందర్తో రాజీనామా చేపించి.. కడియంను కాపాడే ప్రయత్నం జరుగుతోందని

2 లో



## స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలి: రామచంద్రరావు

ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. యాంటీ ఇండియా ఐడియాలజీ ఉన్నవారికి కాంగ్రెస్ నిన్న ఇందిరా గాంధీ అవార్డులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మనమందరం ముందుకెళ్లాలని సూచించారు. చైనా, అమెరికా తమ ఉత్పత్తులను పెంచి.. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయని విమర్శించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఎవరి మీద భారతదేశం ఆధారపడే పరిస్థితి లేదని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ స్వదేశీ ఆయుధాలతో జరిగిందని.. అందుకే ఈ ఆపరేషన్ అంత సక్సెస్ అయ్యిందని రామచంద్రరావు పేర్కొన్నారు.

# ఏ తప్పూ చేయలేదు.. లైడిటెక్టర్ టెస్ట్‌కి రెడీ: కేటీఆర్

ఆరోపించారు. కాంగ్రెస్ గుర్తుపై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి దానం దొరికిపోయారన్నారు. అనర్హత వేటు పడితే ఇజ్జత్ పోతుందని రాజీనామా చూపిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. సాకేంతిక సాకులు చూపి కడియంను కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నిక కంటే ముందే గ్రేటర్ ఎన్నికలొస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు.

రేవంత్‌పై తీవ్ర ఆరోపణలు..

దేశంలోనే అతిపెద్ద భూకుంభకోణానికి రేవంత్ రెడ్డి తెర తీశారని మాజీ మంత్రి ఆరోపించారు. 9,292ఎకరాల ప్రభుత్వ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొట్టేయబోతున్నారన్నారు. రేవంత్ భూకుంభకోణంపై బీజేపీ నేతలు స్పందించాలని డిమాండ్ చేశారు. అయితే బీజేపీ కూడా కుంభకోణంలో భాగమని... అందుకే స్పందించడం లేదని విమర్శించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ ముఖ్యమంత్రి అయితే ఇలానే ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఏవీ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డిలకు భూములను అప్పజెప్పే యత్నం జరుగుతోందంటూ సంచలన కామెంట్స్ చేశారు. రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నారన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన డి ఈ సంధ్యారాణి



**పాలకుర్తి (నమస్తే హైదరాబాద్):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్, మిషన్ భగీరథ డిఈ కే సంధ్యారాణి పాలకుర్తికి చెందిన కాంట్రాక్టర్ కమ్మగాని సురేష్ దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ ఇంట్రా పైప్ లైన్లు పనులను చేశాడు. పనులు పూర్తయి 6 సంవత్సరాలు గడుస్తున్న పెండింగ్ 1.05 లక్షలు ఇవ్వాల్సి ఉన్న బిల్లు చేయకుండా సతాయిస్తుంది. విసిగి వేసారి పోయిన కాంట్రాక్టర్ సురేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. 1.05 లక్షల బిల్లు గాను డిఈ సంధ్యారాణి 10వేలు డిమాండ్ చేయడంతో, ఆమె సూచించిన కిందిస్థాయి అధికారికి శుక్రవారం ఫోన్ పే చేశాడు. వెంటనే రైడ్ చేసిన ఏసీబీ డి.ఎస్.పి వై రమేష్, సీఐ ఎస్ రాజు, ఎల్ రాజు, ఏసీబీ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. పక్కా ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు ఆమెను అరెస్ట్ చేసి, పై అధికారులకు సమాచారం అందించి, కోర్టులో హాజరు పరిచేందుకు వరంగల్ కు తీసుకెళ్లారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1094కు సమాచార ఇవ్వాలని ఏసిబి డిఎస్పి రమేష్ సూచించారు. లంచాలు తీసుకోవడం నేరమని, ప్రజలు తమను స్వచ్ఛందంగా సంప్రదించొచ్చని సూచించారు.

## బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ అరెస్ట్

**కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్)** :జేఎన్టీయూ యూనివర్సిటీ స్థాపించి నేటికి 60 సంవత్సరాలు ( డైమండ్ జూబ్లీ) గడవడంతో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందుకు స్థానికంగా ఉన్న విద్యార్థి నాయకులని ముందస్తు అరెస్టులు చేయడంలో భాగంగా బి ఆర్ ఎస్ వి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ ని అరెస్ట్ చేసి జేఎన్టీయూ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.




# చెకుముకి సైన్స్ సంబరాలకు విద్యార్థుల ఊరేగింపు

### శారీరక-మానసిక దృఢతతోనే మూర్తిమత్వం ఎన్ఐటి ఆచార్యుడు రవికుమార్





**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్, నవంబర్ 21 (నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన చెకుముకి పిల్లల సైన్స్ సంబరాలు విద్యార్థుల సందడితో కళకళలాడాయి. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జెడ్పీబీహెచ్ఎస్ టీచింగ్%-%లెర్నింగ్ సెంటర్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థుల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ధర్మ ప్రకాశ్ అధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ రామ్ధన్ మాట్లాడుతూ "భారతదేశం అగ్రదేశాలతో పోటీపడే శక్తి ఉన్నా%ౕ% సమాజంలో మూఢనమ్మకాల బారిన పడిన వర్గాలు ఇంకా ఉన్నాయి. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం పెంపొందితేనే సమాజం శాస్త్రీయ మార్గంలో ముందడుగు వేస్తుంది" అని పిలుపునిచ్చారు. తరువాత జరిగిన వైజ్ఞానిక సదస్సులో ఎన్ఐటి వరంగల్ ఆచార్యుడు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ

"ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే కాదు%ౕ% శారీరక%-%మానసిక దృఢత కూడా అంతే ముఖ్యం. క్రీడలు, వ్యాయామం, ఆచరణీయ అలవాట్లు ఉండీ విద్యాభ్యాసం సాగితేనే నిజమైన మూర్తిమత్వం ఏర్పడుతుంది" అన్నారు.

తరువాత జరిగిన ప్రతిభా పోటీల్లో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఫలితాలు ఇలా:

ప్రభుత్వ విభాగం: జెడ్పీహెచ్ఎస్ దేవుదూరు ప్రథమం, జెడ్పీహెచ్ఎస్ తాటికాయల ద్వితీయం. రెసిడెన్షియల్ విభాగం: బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రథమం.

ప్రైవేట్ విభాగం: ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రథమం, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ ద్వితీయం. ప్రతిభ చూపిన బృందాలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. కార్యక్రమాన్ని కవితాదేవి, సురేష్, రామకృష్ణులు సమన్వయం చేయగా, ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ, సుధీర్ రెడ్డి, రమ్యశ్రీతో పాటు అనేక పాఠశాలల గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పట్వీన్ సిటి చిప్పింగ్ & గోవా యనియన్ అసోసియేషన్ ఎన్నికల్లో ఫాల్గుణ రావు ప్యానల్ విజయం



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్)** :శ్రీ అయ్యప్పట్వీన్ సిటి చిప్పింగ్ %ం% గోవా యనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్నికలు లో ఫాల్గుణ రావు విజయం సాధించారు.వారి ప్యానల్ సభ్యులతో కలిసి ఎల్లం నాయుడు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ని కలిశారు. వారిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నమ్మకంతో గెలిపించిన వారికి చేదోడువాదోడుగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని, వారికి ఏ విషయంలోనైనా తాము అండగా ఉంటామని అన్నారు. విజయం సాధించిన అధ్యక్షులు వారి పానల్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

విజయం సాధించిన ప్యానల్ సభ్యుల వివరాలు బైపోతూ పాల్గుణ రావు -ప్రెసిడెంట్ అభ్యర్థి, సివకల జోగారావు -జెనరల్ సెక్రెట్రీ, సిరిపురం భగేశ్వర్రావు -వైస్ ప్రెసిడెంట్, తమిరి విష్ణు, కొండాడ కామరాజు, ముల్లి కమల్ హాసన్, పద్మ వాసు, బెవర భగేశ్వర్ రావు, కాశి చిన్నారావు స్వామి, రామకృష్ణ స్వామి, %ఖ%. భీమా రావు, కొర్ర గణపతి, ఎ. చిన్నయ్య, ఆర్. రాజు స్వామి, బి. దాలి నాయుడు, బి. షణ్ముఖ రావు,జి. తిరుపతి రావు, మల్లేష్, ఎ.గిరి, బి. చిన్నారావు. ఈ సందర్భంగా అధ్యక్షులు బి ఫాల్గుణ రావు మాట్లాడుతూ ఎల్లం నాయుడు తో కలిసి ఎమ్మెల్యే గాంధీని కలవడం ఆనందంగా ఉ ఒదని వారి విజయాలకు సహకరించే ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మడికొండలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం వేడుకలు





**కాజీపేట్ నవంబర్ 21 నమస్తే హైదరాబాద్** నవంబర్ 21 తేదీని ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వ వార్షికోత్సవ వేడుకలను అని పురస్కరించుకుని మడికొండ ముదిరాజ్ మరియు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మడికొండ గారి అధ్వర్యం లో పండుగ సాయన్న ముదిరాజ్ గ్రౌండ్ లో ముదిరాజ్ జెండా పండుగను గనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి %ఖీజూ% మడికొండ అధ్యక్షులు మరియు జిల్లా ముదిరాజ్ యువత అధ్యక్షులు దువ్వ నవీన్ గారు మరియు దువ్వ కొమురయ్య గారు హాజరై ముదిరాజ్ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమం లో ముదిరాజ్ కుల పెద్దమనుషులు నర్రా దుర్గయ్య,దువ్వ చిన్న కుమార్,దువ్వ విజయ్,కుక్కల దేవరాజ్,కుక్కల శ్రీకాంత్,మాస్టర్ కుమార్,మొర రవి,బాల్సుకురి సమ్మయ్య,దువ్వ సదానందం,యాదగిరి మరియు కుల సంఘ బంధువులు అందరూ పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ శుభవార్తలు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) హైదరాబాద్ వాసులకు శుభవార్తలు ప్రకటించింది. చార్మినార్ సమీపంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి బహుళ స్థాయి పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు, అలాగే ఆస్తిపన్ను వడ్డీలపై 90% రాయితీని అందించడానికి కీలక తీర్మానాన్ని తీసుకున్నట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో నగర అభివృద్ధికి సంబంధించిన 24 తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా, ఆస్తిపన్ను వడ్డీల వసూలు చేయడంలో 90% రాయితీ కల్పించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని నిర్ణయించారు. ఇది వన్-టైమ్ సెటిల్‌మెంట్ కు మరో అవకాశం కల్పించడానికి అవసరమని ప్రభుత్వం సూచించింది.నగర అభివృద్ధికి సంబంధించి ఇతర నిర్మాణాలు కూడా జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఆమోదం పొందాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఫ్లైఓవర్, రోడ్ ఓవర్ బ్రిడ్జ్, ప్రత్యామ్నాయ మార్గాలు నిర్మాణం కొనసాగుతున్నాయి. ఫలక్నుమా వద్ద సమాంతర ఆర్.ఓ.బి., ఫతేనగర్ ఫ్లైఓవర్ మరమ్మత్తు పనులకు అనుమతులు జారీ చేయబడ్డాయి. అబిడ్స్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 56 సెల్లర్ దుకాణాలను వేలం ద్వారా అప్పగించే నిర్ణయం కూడా తీసుకున్నారు.చార్మినార్ సమీపంలో రద్దీ తగ్గించడానికి, డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్ఫర్ (%ఐదీఖీూ%) మోడల్ కింద బహుళ స్థాయి పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనను జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఆమోదించింది. ఈ పార్కింగ్ కాంప్లెక్స్ ప్రారంభంలో 15 సంవత్సరాల రాయితీ వ్యవధితో ఉంటుంది, ఆ తర్వాత పనితీరు ఆధారంగా 5 సంవత్సరాలు పొడిగించే అవకాశం ఉంటుంది.అదేవిధంగా, ఖైరతాబాద్ జోన్‌లోని 10 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్వహణకు ప్రైవేట్ టెండర్లను ఆహ్వానించాలని నిర్ణయించారు. ఖాజాగూడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణను ప్రైవేట్ ఆపరేటర్‌కి లీజ్ ఇవ్వడానికి ఆమోదం ఇచ్చారు.వ్యర్థాల సేకరణ, ఫాగింగ్ కార్యకలాపాలకు వినియోగించే జీహెచ్ఎంసీ వాహనాలకు %ఱూ% ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి కూడా కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాక, ఓవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ నుంచి సంతోష్ నగర్ వైపు డౌన్ రాంప్ నిర్మాణానికి అవసరమైన ఏడు ఆస్తులను స్వాధీనం చేసుకోవడం ద్వారా రోడ్డు అభివృద్ధి ప్రణాళికకు



జీహెచ్ఎంసీ ఆమోదం ప్రకటించింది.

# ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి 62 లక్షల నిధులు మంజూరు

–ఉప్పల్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ముదిరాజ్ సంఘం బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.62 లక్షలు, నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.62 లక్షలు లో భాగంగా రెండో అంతస్తు పూర్తి చేయడంతో పాటు లిఫ్ట్ ఏర్పాటు ముదిరాజ్ సంఘం అవసరమైన ఎలివేషన్ వంటి పనులకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ముదిరాజ్ కుల సంఘానికి అవసరమైన రెండవ అంతస్తుకు సంబంధించి ఏ విధంగా అయితే నిర్మాణం కావాలో ఆ విధంగా చేసుకోవడానికి సంపూర్ణ మద్దతు ఉంటదని తెలియజేయడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.

అందులో భాగంగానే ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాంకాళి నరసింహ ముదిరాజు, ఉపాధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, ఈగ సంతోష ముదిరాజ్,మాజీ అధ్యక్షులు కంచ మీది శివయ్య ముదిరాజ్, ఫిషర్ అసోసియేషన్ అధ్యక్షులు రాపాక వెంకటేష్ ముదిరాజు, తలారి జాంగిర్ ముదిరాజ్,ఈగ లక్ష్మణ్ ముదిరాజ్, బరంపేట రామ ముదిరాజ్,ఈగ శ్రీనివాస్ ముదిరాజు, ఈగ బాబు ముదిరాజు, మహంకాళి కృష్ణ ముదిరాజ్,ఈగ రాజేష్ ముదిరాజ్, కుశంగుల సతీష్ ముదిరాజ్, మామిండ్ల సురేష్ ముదిరాజు,ఈగ దాసు ముదిరాజ్, మంద శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి..!

నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కి ఎమ్మెల్యే వినతి



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :**కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి నిలిచిపోయిందని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కూడా పూర్తి చేయలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. తొమ్మిది డివిజన్లలో సమస్యలు రోజు రోజుకు పేరుకుపోతున్నాయని, నిధుల మంజూరు విషయంలో జోనల్ కమిషనర్ కూకట్ పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఇతర ప్రాంతాలకు ఎక్కువ నిధులు ఇచ్చి తొమ్మిది డివిజన్లు ఉన్న కూకట్ పల్లికి మాత్రం తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. నిధులు లేక రోడ్లు, నాలాలు , శ్మశానవాటికల అభివృద్ధి నిలిచి పోయిందని సత్వరం పనులు చేపట్టాలని కోరారు. గడిచిన ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్న ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో రూ.9.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణాలకు నిధులు మంజూరు





## –ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ఉప్పల్, నవంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రంగాలలో దూసుకుపోతుందన్నారు.

నాడు ఇచ్చిన మాట ప్రకారం కాప్రా డివిజన్లో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి రూ.9.20 కోట్ల నిధులను మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.దీంతో సీఎం రేవంత్రెడ్డి చిత్ర పటానికి కాప్రా తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం చేపట్టిన పాలాభిషేకం కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాట ఇచ్చారంటే.. మడిమ తిప్పని మహానేత మన సీఎం రేవంత్రెడ్డినని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు.

నాడు కాప్రాకు రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో కాప్రా సర్కిల్లో స్పోర్ట్స్ స్టేడియాలను నిర్మిస్తామని మాట ఇచ్చారన్నారు. ఆ మాట ప్రకారం కాప్రా డివిజన్లోని వల్యార్నగర్లో రూ.3.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియం, గెలీలియోనగర్లో రూ.6 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించిన మహానేత మస సీఎం గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా, చర్లపల్లి కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవీ ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ ,కొత్త అంజి రెడ్డి ,రాఘవ రెడ్డి ,పత్తి కుమార్, కాప్రా డివిజన్ అధ్యక్షులు కోబరి నాగశేషు,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ , ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్,గడ్డం యాదగిరి, పెద్ది శ్రీను,తోటకూర శ్రీకాంత్,ఎక్బుల్, పుట్టబాబురావు, మల్లారెడ్డి, రాకేష్ యాదవ్, నాగరాజు యాదవ్, సాయి యాదవ్, శ్రీహరి, ముర్తజా, ప్రదీప్,సంతోష్ ,సతీష్ యాదవ్, రిజ్వాన్, షాబుధిన్, రిజ్వాన్ ఖాన్, ప్రశాంత్ గౌడ్,సురేందర్ రెడ్డి, జగదీష్, అశోక్,అలీ,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వ్యసనాల కేంద్రాలుగా మారుతున్న గోపాల స్వామి ఆలయ పరిసరాలు



**నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్)**హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములో ఉన్న గోపాలస్వామి ఆలయం సమీప ప్రాంతాలు ఇటీవల కాలంలో యువత వ్యసనాలకు అడ్డాగా మారుతున్నాయి. ఆలయం పక్కనే, చుట్టుపక్కల ఉన్న నిర్మానుష్య ప్రదేశాల్లో కొద్ది మంది యువకులు వ్యసన పదార్థాలను వినియోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రతిరోజూ ఆలయానికి వచ్చే భక్తులు, చిన్నపిల్లలు, పెద్దలు ఈ పరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన దేవాలయం చుట్టూ వ్యసనాల వంటి దురాచారాలు చోటుచేసుకోవడం సాంస్కృతికంగా, సామాజికంగా సరైంది కాదని ప్రజలు చెబుతున్నారు.

తక్షణ చర్యలు అవసరం స్థానికుల అభిప్రాయం ప్రకారం ఆలయం చుట్టూ పోలీసులు పహారా పెంచాలి అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని నియంత్రించాలియువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి ప్రాంతాన్ని శుభ్రం చేసి, సురక్షితంగా ఉంచాలి అని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాజీపేటలో ఇంజినీరింగ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 4వ బిఇసి సమావేశం

కొత్త బాధ్యతలు స్వీకరించిన ఇంజినీరింగ్ సి పి డబ్ల్యూ ఎల్ వినాయకుమార్‌కు సత్కారం



**కాజీపేట నవంబర్ 21 నమస్తే హైదరాబాద్** కాజీపేట: ఇంజినీరింగ్ బ్రాంచ్/కాజీపేట్/ఎస్ ఈ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన 4వ బిఇసి సమావేశంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సి పి డబ్లు ఐ వినయ్ కుమార్‌ను పవన్ నాయక్ శాలువాతో సత్కరించారు. సమావేశ సందర్భంగా ఇంజినీరింగ్ మరియు బ్రిడ్జెస్ విభాగాల ఉద్యోగులను కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినాయకుమార్‌కు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా విన్న కార్యదర్శి కే. దిలీప్ మాట్లాడుతూ వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో చైర్మన్ శంకర్, అసిస్టెంట్ కార్యదర్శి పవన్ నాయిక్, కార్యవర్గ సభ్యులు చరణ్, సంజీవ, రాజమౌళి, కోటేశ్వరరావు, నవత, వర్కింగ్ కమిటీ సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లో రూ.27 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు

పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

–ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, నవంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులు, సాయిరాం నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సుమారు 27 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల లో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ.రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, పల్లె వేణు గౌడ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బంటి గౌడ్, చిన్న, సాయిరాం నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, , జివిఎస్. సాబీర్ పాషా, ప్రకాష్, రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వర్షాల హెచ్చరిక!



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ (%ూూాణపీూ%) తాజా అంచనా ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రంలో నవంబర్ 22వ తేదీ (శనివారం) నాటికి ఒక కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించింది. ఈ వ్యవస్థ ఏర్పడిన తర్వాత పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. ఇది రాష్ట్ర తీరంలోని పలు జిల్లాలపై ప్రత్యక్ష–పరోక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

తాజా అంచనాల ప్రకారం, ఈ అల్పపీడనం నవంబర్ 24వ తేదీ (సోమవారం) నాటికి వాయుగుండంగా మారవచ్చని సంయుక్త బులెటిన్‌లో పేర్కొన్నారు. ఆ తర్వాత మరో 48 గంటల్లో ఇది మరింత బలపడి అవకాశం ఉందని, దీని తీవ్రత ఎలా ఉంటుందనే దానిపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ వ్యవస్థ బంగాళాఖాతంలోకి ప్రవేశించిన తర్వాత దాని దిశ మరియు తీవ్రతపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ అల్పపీడన ప్రభావంతో శనివారం నుంచి రాష్ట్రంలోని రాయలసీమ, దక్షిణ తీరు జిల్లాల్లో వాతావరణం మారనుంది. ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల గుడుగుడు ఆవర్షాలు కూడా పడే అవకాశం తోసిపుచ్చలేమని అధికారులు తెలిపారు. రైతులు, మత్స్యకారులు, సామాన్య ప్రజలు ఈ ముందస్తు హెచ్చరికలను గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వాతావరణ శాఖ నుంచి వచ్చే తాజా అప్‌డేట్‌లను నిశితంగా అందుకోవాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సలహా ఇస్తున్నారు. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించాలని కోరారు.

# రామంతపూర్ అవే మేరియా పాఠశాలలో టాలెంట్ ఫీస్ట్-2025-2026









**ఉప్పల్, నవంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** విద్యాకేళికి సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచే హైదరాబాద్ ఆర్చుడియోచేసే ఎడ్యుకేషనల్ సొసైటీ (హైదరాబాద్ ఆర్చుడియోచేసే ఎడ్యుకేషనల్ సొసైటీ) %శ×ఎ% టాలెంట్ ఫీస్ట్ 2025–2026 పోటీలు రామంతాపూర్ అవే మరియా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎఈఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ఫిస్ట్ పోటీలు 21, 22 తేదీలలో జరుగుతాయి. మొదటిరోజు 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు కలము, గలము నృత్యములతో తమ నైపుణ్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్ఎఈఎస్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ బాలశౌ రెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో అక్షర జ్ఞానం మాత్రమే కాదు అంతర జ్ఞానం కూడా ముఖ్యమని అన్నారు. రేపటి సమాజానికి దారులు వేసే భవిష్యత్తు సారధులు అన్నారు. ఈ సందర్భంగా అభిమేర్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయప్రతాప్ మాట్లాడుతూ ఇక్కడ వెలిగిన ప్రతిభ దీపం రాబోయే సంవత్సరాలలో మరింత ప్రకాశిస్తుందని తెలుపుతూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఫిస్టులో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక



**నమస్తే హైదరాబాద్ :** కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్–%××% ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రైబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రైబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు. 1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు. ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు

# చంద్రబాబు మంత్రిత్వం గూగుల్ డేటా సెంటర్ కోసం ముందడుగు!



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం శరవేగంగా ప్రణాళికలు అమలు చేస్తోంది. విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలోని అనంతపురం మండలం తుర్లవాడలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయబడింది. ఈ డేటా సెంటర్ కోసం మొత్తం 308.657 ఎకరాల భూమిని కేటాయించనున్న ప్రభుత్వం, భూములను ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరులో సేకరించి గూగుల్‌కు కేటాయించనుంది. భూసేకరణలో 204 ఎకరాల వరకు డీ పట్టా, శివాయ్ జమేదార్, అలాగే రికార్డుల్లో రికార్డు కాని శివాయ్ జమేదార్ భూములు ఉన్నాయి. ప్రారంభంలో డీ పట్టా భూములకు ఎకరానికి 17 లక్షల రూపాయలు, రికార్డులో రాకపోయిన శివాయ్ జమేదార్ భూములకు 8.5 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ విలువ నిర్ణయించబడింది. అయితే రైతులు ఈ ధర తగినది కాదని అభ్యర్థించారు. రైతుల డిమాండ్ మేరకు డీ పట్టా భూములకు ఎకరానికి 20 లక్షల రూపాయలు, శివాయ్ జమేదార్ భూములకు 10 లక్షల రూపాయలు కొత్త ధరలు నిర్ణయించబడ్డాయి. అలాగే, రైతులు తమ భూమి కోసం 20 సెంట్ల భూమిని తుర్లవాడ సమీపంలో ఇవ్వాలని, మిగతా పరిహారం నగదు రూపంలో పొందాలని కోరారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకారం తెలిపిన తర్వాత, రైతులు గూగుల్ డేటా సెంటర్ కోసం భూములు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ఇప్పటివరకు 60 శాతం పైగా రైతులు అంగీకార పత్రాలను సమర్పించారు. భూమి ఇచ్చిన రైతులకు ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరియు అధికారులు రిజిస్ట్రేషన్ విధానం, అందే ప్రయోజనాలను వివరించారు. భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన రిజిస్ట్రేషన్ ధరకు రెండింతలు చెల్లిస్తారు. రికార్డులో రాకపోయిన శివాయ్ జమేదార్ భూములకు కూడా నిర్ణయించిన ధర ప్రకారం పరిహారం అందుతుంది. అదనంగా, భూమి ఇచ్చిన రైతులకు మూడు సెంట్ల స్థలంలో ఇళ్ల నిర్మాణం, ఫలితంగా కోల్పోయిన కుటుంబాలకు వాణిజ్య సముదాయం నిర్మించేందుకు సౌకర్యం కల్పించబడుతుంది. ఈ సౌకర్యానికి ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఆమోదం అందించారు. రైతులు 3 సెంట్ల బదులుగా 5 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని కోరుతున్నప్పటికీ, ఏపీ ప్రభుత్వం గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో కృతనిశ్చయంతో కొనసాగుతూ భూసేకరణను సులభతరం చేస్తోంది. తద్వారా రైతులు సంతోషంగా తమ భూములను కేటాయిస్తున్నారని అధికారులు తెలిపారు.

# గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో 'అందరికీ ఇళ్లు' హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. రానున్న మూడేళ్లలో 17 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి, పేదలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి 3 నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో టిడ్కో, గృహనిర్మాణ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 'హౌసింగ్ ఫర్ ఆల్' హామీని నెరవేర్చే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయించాం. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం మొత్తం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిగిలిన 17 లక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో పూర్తి చేయాలి. దీనిలో భాగంగా వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు జరగాలి" అని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని, త్వరలోనే టిడ్కో, గృహనిర్మాణ శాఖల సిబ్బందితోనూ సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న లబ్ధిదారుల సర్వేను వేగంగా పూర్తి చేసి, అర్హుల జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. లబ్ధిదారులు స్థలం కావాలని కోరితే కేటాయించండి... సొంత స్థలం ఉన్నవారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ప్రతి వివరమూ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి" అని చంద్రబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఇస్తున్న అదనపు సాయాన్ని ఇకపై ముస్లిం మైనార్టీలకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీని ద్వారా 18 వేల మంది ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50 వేల చొప్పున సాయం అందుతుందని, దీనికి రూ. 90 కోట్లు అవసరమవుతాయని వివరించారు. గత ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల 2014–19 మధ్య కాలంలో నిర్మించిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించిన రూ. 920 కోట్ల బిల్లులు నిలిచిపోయాయని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఏ విధంగా ఈ బిల్లులను అడ్డుకుందో కేంద్రానికి వివరించి, వాటిని తిరిగి రాబట్టేందుకు సంప్రదింపులు జరపండి. గతంలో నరేగా పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా ఇదే తరహాలో తిరిగి వచ్చేలా చేశాం. అదే పద్ధతిలో ఈ హౌసింగ్ బిల్లులను కూడా సాధించాలి" అని అధికారులను ఆదేశించారు. 2014–19 మధ్య 8 లక్షల ఇళ్లు, 2019–24 మధ్య 5.80 లక్షల ఇళ్లు నిర్మించినట్లు అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఈ సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు టిడ్కో, హౌసింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు: ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కొత్త కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

సిద్ధిపేటంది ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. హరీశ్ రావు, "ఇందిరానగర్ పాఠశాల అంటే ఎల్లప్పుడూ ఉత్సాహభరిత విద్యార్థులు గుర్తుకు వస్తారు. నేను ఇక్కడకు ఎప్పుడూ వస్తే ఒక కొత్త శక్తిగా తిరిగి వెళ్తాను. ఇది నిజంగా గొప్ప భావన" అన్నారు. పాఠశాల అందంగా తీర్చిదిద్దినందుకు, విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందించిన హరీశ్ రావు, "ఇక్కడకు రావడం కొంత మంది ఉపాధ్యాయులకు భయం అనిపించవచ్చు. కానీ ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుల కృషి, పట్టుదల వల్లే ఇంత ఫలితాలు వస్తున్నాయి. నా సహకారం మాత్రమే చేయగలుగుతాను, నిజమైన విజయం ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమైందని" అన్నారు. అతను కొనసాగించి, "ఈ రాష్ట్రంలోని టాప్ 10 స్కూల్స్‌లో ఇందిరానగర్ పాఠశాల టాప్ 3లో ఉంది. ఇంకా ఫెసిలిటీస్ అందిస్తే పాఠశాల ఇంకా ముందుకు వెళ్తుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ల్యాబ్, డైనింగ్ హాల్ వంటి అవసరాలను నెల రోజులలోనే అందిస్తాను. అవసరమైతే నా సొంత డబ్బుతో కూడా చేస్తాను. లోటు ఉండకూడదని చెప్పదలిచాను. నేను ఏది చేయాలనుకుంటే, ఫస్ట్‌గా అది ఇందిరానగర్ స్కూల్‌కి మాత్రమే చేస్తాను" అన్నారు. హరీశ్ రావు సిద్ధిపేటలో ఫార్మసీ కాలేజ్‌ను కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ సహకారంతో ఆరు ఎకరాల స్థలంలో %దీ్రాష్ట్రుతీఝఎ% కళాశాల కట్టించారని, సిద్ధిపేటలో రెండు మెడికల్, రెండు నర్సింగ్, రెండు పారామెడికల్ కాలేజీలు, నాలుగు పాలిటెక్నిక్, అగ్రికల్చర్ వంటి అన్ని విద్యాసంస్థలు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని, %గ్రా.ఎ.ూ%. ఇందిరానగర్ నుంచి మహమ్మద్ అనాస్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో కెప్టెన్‌గా ఉండటం గర్వకారణమని చెప్పారు. హరీశ్ రావు తెలిపినట్లే, ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లో మొత్తం 45 సీట్లు వచ్చి, అందులో 16 మంది విద్యార్థులు కేవలం ఇందిరానగర్ పాఠశాల నుంచి వచ్చినట్లు చెప్పారు. ఆటో డ్రైవర్, కార్మికుల, కూలీ పిల్లలు కూడా టాప్ ర్యాంక్‌లో ఉండడం గర్వకారణమని అన్నారు. 260 మంది 10వ తరగతి విద్యార్థుల్లో 16 మంది 600 మార్కుల్లో 550 పైగా సాధించారని, అలాంటి విద్యార్థులకు క్యాష్



ప్రైజ్, సిల్వర్ మెడల్ ఇస్తానని ప్రకటించారు. హరీశ్ రావు విద్యార్థులకు సూచించినట్లే, "టీవీ, ఫోన్, ఫంక్షన్స్‌తో సమయం కోల్పోకండి. చదువులో ఏకాగ్రత సాధించండి. భవిష్యత్తుకు నిచ్చెన అడుగులు వేయండి. త్వరలో మీ తల్లిదండ్రులకు కూడా ఉత్తరం రాస్తాను. ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి రికమండేషన్లు రావడం ఇందిరానగర్ పాఠశాల గొప్పతనాన్ని చూపిస్తుంది.

# 24 గంటల త్రీఫేజ్ విద్యుత్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## లో–వోల్టేజీ సమస్యలకు చెక్



**నమస్తే హైదరాబాద్ :** , నియోజకవర్గం లో త్వరలో 24 గంటల త్రీ ఫేస్ కరెంటు అందుబాటులోకి రానున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుఅన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న ఆర్‌డిఎస్ఎస్ ) పథకాన్ని ఆయన సొంత గ్రామమైన బడేవారిపాలెంలో శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు వేశారని , వలేటివారిపాలెం మండలం పోకూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఇకపై నిరంతరాయంగా త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. .

గ్రామీణ ప్రాంతాల్లో తరచుగా తలెత్తే విద్యుత్ అంతరాయాలు, లో–వోల్టేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయి. బడేవారిపాలెం ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో ఈ పథకం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఇప్పటికే ఈ పథకం కింద వలేటివారిపాలెం మండలంలోని పోలినేనిచెరువు, చుండి, గరుకుపాలెం, వీరన్నపాలెం, కాకర్లపాలెం, కట్లమ్మపాలెం గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. ఈ గ్రామాలకు ప్రస్తుతం 24 గంటల పాటు నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనివల్ల గృహావసరాలకే కాకుండా, వ్యవసాయ బోర్లకు కూడా నాణ్యమైన కరెంట్ అందుతుందని తెలిపారు.

బడేవారిపాలెంలో పనులు ప్రారంభించిన అనంతరం, త్వరలోనే కాకుటూరు, నూకవరం, నేకునాపురం, శాఖవరం, కలవల్ల, పోలినేనిపాలెం, మరియు జె.ఉప్పలపాడు గ్రామాల్లో కూడా ఈ స్కీమ్ పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశం లో–వోల్టేజీ సమస్యను నివారించడం. ఇందుకోసం గ్రామాల్లోని పాతబడిన, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాడైపోయిన కరెంటు తీగలను తొలగించి, సామర్థ్యం కలిగిన కొత్త వైర్లను బిగిస్తున్నారు. దీనివల్ల విద్యుత్ ప్రమాదాలు తగ్గడమే కాకుండా, సరఫరాలో నాణ్యత పెరుగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి కట్ట వెంకటేశ్వర్లు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నాగేశ్వరరావు,వీరయ్య , ఇతర అధికారులు నాయకులు పాల్గొన్నారు

## జగన్ పై కూటమి నేతలు అక్కసును వెళ్లగక్కడమే పనిగా పెట్టుకున్నారా?



**నమస్తే హైదరాబాద్ :** . దుర్బుద్ధి తో చూసే వారికీ ప్రజాభిమానం ఎలా తెలుస్తుంది..

సయ్యద్ గౌస్ మోహిద్దీన్..

వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి....

మార్కాపురం..వైసిపి అధినేత మాజీ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హైదరాబాద్ వెళ్ళిన నేపథ్యంలో అభిమానంతో ప్రజలు ఆయన్ని చూసేందుకు వచ్చారని,దుర్బుదీతో ఆలోచించే టీడీపీ నేతలకు జనాభిమానం అంటే ఏం తెలుస్తుందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం నాడు ఒక ప్రకటన లో విమర్శించారు.ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతు చంద్రబాబుకు లేని ప్రజాభిమానం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్న ఆసూయ టీడీపీ నేతల్లో గూడుకట్టుకొందన్నారు.జగన్ కు ఉండే ప్రజాభిమానం చూడలేక,ఓర్వలేక టీడీపీ నేతలు ఆసూయతో విమర్శలు చేస్తున్నారని ఆయన ఏద్దేవా చేశారు. వాస్తవాన్ని ఒప్పుకోవడం టీడీపీ నేతలు అలవాటు చేసుకోవాలన్నారు. లేకపోతే కడుపుమంటతో టీడీపీ నేతలు కుమిలి పోవటం తప్పా మరో మార్గం వారికి లేదన్నారు. ఆసూయ పూరిత విమర్శలు పక్కనపెట్టి ఏపీలో పాలనను టీడీపీ నేతలు గాడిలో పెడితే బాగుంటుందని ఆయన సూచించారు.....

# మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం లో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రౌండ్ టేబుల్ సమావేశం.





**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం:మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా,సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు అందే నాసరయ్య ఎర్రగొండపాలెం నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఎర్రగొండపాలెం లోని స్థానిక ఎన్జీవో హోం నందు అఖిలపక్ష పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ఆమ్ ఆద్మీ బి.ఎస్.పి వి.సి.కె పార్టీ మరియు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రైతు సంఘం నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా,సిపిఐ సీనియర్ నాయకులు అందే నాసరయ్య సిపిఎం నాయకులు సోమయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవేండ్ల శ్రీనివాసరావు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వేసపోగు సుదర్శనం ఎంపీజే రాష్ట్ర నాయకులు రజాక్,సిపిఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య లు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలనేది క్రీశే పూల సుబ్బయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పటినుండి మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉందని గత పాలకులు అశాస్త్రీయంగా పార్లమెంట్ కేంద్రంగా జిల్లాలు ఏర్పాటు చేశారు ప్రజల మనోభావాలు పట్టించుకోకుండా చేశారని వారు అన్నారు చంద్రబాబు ఎన్నికల వాగ్దానంలో భాగంగా మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు ఇటీవలే మంత్రుల సబ్ కమిటీ లో తీర్మానం చేశామని త్వరలో ప్రకటిస్తామని హడావుడి చేశారని అన్నారు సి ఎస్ పురం మండలం కనిగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు జిల్లా ఊసే ఎత్తలేదు కాబట్టి ఈ వైఖరి మాకు అటు ప్రజలకు అనుమానం వస్తుందని అన్నారు.15/11/ 2025 వ తేదీన మార్కాపురంలో మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించామని 21/11/ 25వ తేదీన ఎర్రగొండపాలెం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలియజేశారు అలాగే 24/11/ 2025వ తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టాలని శ్రీశైలాన్ని కూడా మార్కాపురంలో కలపాలని తీర్మానించడం జరిగింది గత పాలకుల నిర్లక్ష్యం వలన ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని మార్కాపురం జిల్లా కొరకు ఐదు నియోజకవర్గాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలంగాణ సాధన తరహాలో ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు వలసలు నివారణ కావాలంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న విద్యార్థులకు యువతకు కల్పన జరగాలంటే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయటమే ఏకైక లక్ష్యమని అన్నారు.అనంతరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబును కలిసి జిల్లా ఆవశ్యకతను వివరించి త్వరగా జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కే వి కృష్ణ గౌడ్,బీఎస్పీ నాయకులు రాచిటి ప్రసాద్,విసికె పార్టీ నాయకులు టి అచ్చయ్య,మాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎలిసెల కోటేశ్వరరావు ఏపీజెఎసి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య, రిటైర్డ్ ఎన్జీవో నాయకులు తాళ్లపల్లి సుబ్బారావు,సిపిఐ నాయకులు బి రామయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు డి బాలకృష్ణారెడ్డి ఎస్ కె మహబూబ్ వలీ దళిత ఉద్యమకారుడు కోట డేవిడ్ రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి,దళిత నాయకులు మెడబలిమి మౌంట్ బాటన్ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య బీసీ నాయకులు ముటుకూరి వెంకటేశ్వర్లు గజ్జ వెంకటేశ్వర్లు దళిత హక్కుల పోరాట సమితి నాయకులు తిరుమలయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.....

## హాకీలో రాష్ట్రస్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక!




**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి ప్రకాశం జిల్లా 69వ అండర్–14 హాకీ టోర్నమెం ట్‌లో క బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచి, పాఠశాల జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో ఈ పాఠశాల నుంచి ముగ్గురు (3) విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఎంపికైన ఈ క్రీడాకారులు త్వరలో తిరుపతి జిల్లాలోని చంద్రగిరిలో జరగనున్న 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు.ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎం నరసింహామూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొని విజయం సాధించాలని, తద్వారా జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందిస్తూ ఆకాంక్షించారు. అభినందన సభ విద్యార్థులను అభినందించే కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహామూర్తి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు , వ్యాయామ ఉపాధ్యాయులుఉప్పుటూరి సుబ్రహ్మణ్యం, మెండా నరసింహ%శీ%, తది తర ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం ఎంపికైన క్రీడాకారులకు వారి తదుపరి పోటీలకు శుభాకాంక్షలను తెలియజేశారు.










**నమస్తే హైదరాబాద్ :** .కంభం మండలం అనంతపూర్ విజయవాడ జాతీయ రహదారిని సందర్శించిన %ఙుజ ్రా%సుశీల మరియు మార్కాపురం ఆర్టీవో స్పందన మార్కాపురం బ్రేక్ ఇన్స్పెక్టర్ మాధవరావు మరియు కంభం సిఐ మల్లికార్జున మరియు %చీఎ%5 అధికారులు ఎక్కువగా ప్రమాదాలు కంభం పట్టణంలో ఎక్కడ జరుగుతున్నాయి దాన్ని నివారించేందుకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి రోడ్ ఏమైనా ఎక్స్టెన్షన్ చేయాలా అనే దానిపై స్పష్టంగా చర్చించడం జరిగింది ప్రమాదాలు జరగకుండా ఈ విధమైన జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుందని మాట్లాడడం జరిగింది ముఖ్యంగా రాగుపాడు రోడ్డు సమీపంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనేదానిపై స్పష్టంగా చర్చించడం జరిగింది . ఆ రోడ్లో ఎక్కువగా వాసవి విద్యానికేతన్ వాన్సు తిరుగుతుండడంతో ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అనే దానిపై కూడా స్పష్టంగా చుట్టుపక్కల వారితో మాట్లాడటం జరిగింది అలాగే వాసవి విద్యానికేతన్ చైర్మన్ బాబు సార్ తో కూడా దీని గురించి మాట్లాడటం జరిగింది.....

# జగన్ ట్విస్ట్: జడ్జిని చూసి చేసిన కామెంట్ అర్థం ఇదే!



**నమస్తే హైదరాబాద్ :** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడికైనా వెళ్లినప్పుడల్లా పెద్ద హడావిడి సృష్టించడం సాధారణం అయిపోయింది. జగన్ ఎక్కడికి వస్తున్నాడో ఆ ప్రాంత పోలీసులకు పెద్ద టెన్షన్ గా మారిపోతుంది.ఆయన హడావిడి వల్ల ఎవరి మీద కారు ఎక్కుతుందో, ఎవరు దాడికి గురి అవుతారో, ఎవరు ప్రమాదంలో పడతారో అనే భయం పోలీసులు కలిగారు. జగన్ ఎక్కడికి వెళ్ళినా ఈ తరహా అవినీతులు, హంగామాలు జరుగుతుంటాయనే పరిస్థితి ప్రజలకు కూడా తెలిసిందే.ఇక నిన్న తెలంగాణలో సీబీఐ కోర్టు ముందు విచారణకు వచ్చినప్పుడు జగన్ ఏ స్థాయి గందరగోళం సృష్టించారో చూశాం. తన బిల్డప్ కోసం ఏకంగా ఏపీ నుండి తన వైసిపి కార్యకర్తలను రప్పించుకున్నారు. వైసిపి కార్యకర్తల రప్ప రప్ప నినాదాలు, పోస్టర్లు వలన అక్కడ భయానక వాతావరణం ఏర్పడ్డది, ఇది హైదరాబాద్ ప్రజలలో కొంత ఆందోళనను కలిగించింది.ప్రజలు, జగన్ బ్యాచ్ ఎక్కడ దాడి చేస్తుందో, ఎవరిని లక్ష్యంగా చేసుకుంటారో అని భయపడుతున్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లినా, ఇతర కార్యక్రమాల్లో పాల్గొనగా కూడా ఇలాంటి "రప్ప రప్ప" నినాదాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు కోర్టులో కూడా అదే స్థాయి నినాదాలు, హంగామాలు జరిగాయన్న వార్త వినిపిస్తోంది.నెటిజన్లు ఈ రకమైన స్థితిని తీవ్రంగా విమర్శిస్తున్నారు. వైసిపి కార్యకర్తల ఈ విధమైన అరాచకాలు అధికారం పొందిన కొత్త కాలంలోనే కనిపించడం ప్రజలకు భయానకంగా అనిపిస్తోంది. ఇలాంటి నినాదాలు జగన్ కి ప్రతికూల ప్రభావం చూపుతాయని, భవిష్యత్తులో ఏపీ ప్రజలు వైసిపి కి మరోసారి మద్దతు ఇవ్వరు అనే సూచన ఇస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 21 : మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. రాష్ట్రానికి మత్స్యసంపద కీలక ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో దాన్ని మరింత విస్తృతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. మత్స్య సంపద ద్వారా ఆదాయ ఆర్జనలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో కొనసాగుతున్నదని చెప్పారు. దీన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆక్వా సాగుకు ఒక్కో యూనిట్ రూ.1.5 చొప్పున విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఆక్వాకు సంబంధించి మరింత అధ్యయనం కోసం కాలేజీలలో ప్రత్యేక కోర్సులను ప్రభుత్వం ప్రవేశపెడుతున్నదని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ వేట నిషేధం, ఇతర విపత్తుల్లోనూ మత్స్యకారులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అండగా నిలుస్తున్నదన్నారు.

# వాటర్ గ్రిడ్ లకు స్థలం కేటాయింపు లపై దృష్టి పెట్టాలి.




**నమస్తే హైదరాబాద్ :** కాకినాడ జడ్పీ కార్యాలయం సమావేశం మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘాల సమావేశంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...

గతంలో 14వ ఆర్థిక సంఘం మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా ప్రభుత్వమే ఇతర అవసరాల కోసం మళ్ళించడంతో జిల్లా పరిషత్ లు గాని మండల పరిషత్తులు గాని గ్రామపంచాయతీలు గాని ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవం ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా నేరుగా జిల్లా పరిషత్తులు గాని మండల పరిషత్ లకి, పంచాయతీలకి గాని జమ చేయడం జరుగుతుంది

ప్రస్తుతం త్రాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో ఆయా నిధులను త్రాగునీటి అవసరాల కోసం వినియోగించడం వలన చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి

ఉభయగోదావరి జిల్లాలకు గోదావరి జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ చాగల్నాడు ప్రాంతం కానీ, సముద్ర తీర ప్రాంతాల లో గాని త్రాగునీటి సమస్య ఉన్నందున తప్పనిసరిగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

గత ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ పథకం లో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ నేడు కూటమి ప్రభుత్వంలో దాన్ని సమర్ధవంతంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో మొదటి విడతగా గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చొరవతో 1650 కోట్ల రూపాయలు రావడం తొందర్లోనే ధవలేశ్వరంలో శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుతుంది

ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది త్వరలో కొన్ని మండలాల్లో ఈ కార్యక్రమం ఫస్ట్ పేజ్ మొదలవుతుంది

అక్కడ కూడా వాటర్ గ్రిడ్ కి సంబంధించి స్థలాలు ఇవ్వడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి

అనపర్తిలో వాటర్ గ్రేడ్ కి సంబంధించి ఒక ఎకరం కేటాయించమని జిల్లా పరిషత్ స్థలాన్ని అడుగుతున్నాం అది ఎందువలన ముందుకి వెళ్లడం లేదో గౌరవ చైర్మన్ దృష్టికి తీసుకు వస్తున్నాను

రెండు రోజుల క్రితం సీఈఓ కి ఫోన్ చేసినప్పుడు ఆ స్థలం వాటర్ బాడీస్ కింద ఐడెంటిఫై ఉందని చెప్పడం జరిగింది నేను రెవెన్యూ అధికారుల ద్వారా రికార్డు తీస్తే కాదు అని వారు చెప్తున్నారు ఏదేమైనా సత్వరమే నిర్ణయం తీసుకుని వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలి.

ఎన్నో సంవత్సరాలుగా జిల్లా పరిషత్ స్థలాలు ఆక్రమణకు గురైన మనం చర్యలను తీసుకోలేకపోతున్నాం ఉదాహరణకుఅర్ ఎస్ పేట లో జిల్లా పరిషత్ స్థలంలో ఒక ప్రజాప్రతినిధి ఇల్లు కట్టుకుని ఉంటున్నా ఏమి చర్యలు లేవు. సర్వే చేసి ఆక్రమణ నిర్ధారించినా జిల్లా పరిషత్ నుండి చర్యలు లేవు. కానీ ఇక్కడ ప్రభుత్వ అవసరాలకు స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్ అడ్రస్ చేసినా నేను అడ్రస్ చేసినా జిల్లా పరిషత్ మీన మేషాలు లెక్క కట్టే పరిస్థితి.

ఈ సమస్య మా తండ్రి ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుండి చెబుతున్నా జిల్లా పరిషత్ నుండి చర్యలు లేవు, దానిపై ఒక క్లారిటీ ఇవ్వాల్సిందిగా సీఈఓ గారిని కోరుతున్నాను

అదే ప్రాంతంలో ఒక మహిళ 50 సంవత్సరాల క్రితం నుండి పూరిపాక వేసుకుని నివసిస్తుంటే గత ప్రభుత్వంలో మండల పరిషత్ అధికారులు దౌర్జన్యంగా తొలగించి వేశారు ఆ మహిళ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది

ఈరోజు ఆ విధంగా కాకుండా ఒక పద్ధతి ప్రకారం సర్వే నిర్వహించి ఆక్రమణ నిర్ధారించినా తొలగించలేని పరిస్థితి

మరో ప్రక్క అనపర్తిలో స్థలం అడుగుతున్నా ఇవ్వలేని పరిస్థితి ఇటువంటి వ్యత్యాసాలు ఎందుకు వస్తున్నాయో తెలియజేయమని కోరుతున్నా

రక్షిత మంచినీరు అనేది నేడు చాలా ముఖ్యం కావడంతో కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇస్తుంది కానీ గత ప్రభుత్వంలో సద్వినియోగం చేసుకోలేదు

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూషన్ చెల్లించలేని పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలంటే ప్రభుత్వ శాఖలన్నీ ముందుకు రావాలి

సీఈఓ రెవెన్యూ శాఖతో చర్చించి అనపర్తిలో స్థలం కేటాయించడానికి ఉన్న ఇబ్బందులను పరిష్కరించి సత్వరమే స్థలం కేటాయించే ఏర్పాటు చెయ్యాలి.

రోడ్ల వ్యవస్థకు త్రాగునీటి వ్యవస్థకు జిల్లా పరిషత్ నిధులు కూడా వినియోగించగలిగితే అభివృద్ధిలో ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నాను

# మెప్మాలో ఉలికిపాటు




**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 21 : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. వీటిపై విజిలెన్స్ విచారణకు రంగం సిద్ధమవుతోంది. దీంతో రూ.కోట్లు స్వాహా చేసిన ఆర్పీలు, వారి వద్ద ముడుపులు తీసుకొని సంపూర్ణ సహకారం అందించిన అధికారులు, సిబ్బందిలో వణుకు మొదలైంది. గత కొన్నేళ్లుగా బోగస్ గ్రూపులతో పొదుపు మహిళల పేరుతో రూ.కోట్ల దోపిడీ వ్యవహారాన్ని 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చింది. తాజాగా కార్యాలయంలోని సీవోలు, కొందరు సిబ్బంది, చివరికి ముఖ్యఅధికారి అవినీతి వ్యవహారాలు బహిర్గతమవుతున్నాయి. ఆర్పీల చేతిలో మోసపోయిన పొదుపు మహిళలు మెప్మా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ వారి మొర అలకించేవారు కరువయ్యారు. 'ఆంధ్రజ్యోతి' కథనాలను ఆసరా చేసుకొని ఆ సంస్థ అధికారి ఆర్పీలను బెదిరించి భారీగానే వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒకరిపై ఒకరు నిందలు.. వాస్తవాలు వెలుగులోకి

మెప్మాలో చోటుచేసుకున్న అవినీతిపై రెండు రోజులుగా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది. సునీల్ అనే కాంట్రాక్టు ఉద్యోగి ఆఫీసు నిధులను డ్రా చేసి మోసం చేశాడని పోలీసులకు పీడీ శ్రీహరి ఫిర్యాదు చేయడంతో సునీల్‌ను వారు అదుపులోకి తీసుకున్నారు. అతను మెప్మాలో అవినీతి వ్యవహారాలను ఒక్కొక్కటిగా బహిర్గతం చేస్తున్నాడు. అన్నీ పీడీ కనుసన్నల్లోనే జరిగాయని వెల్లడిస్తున్నట్లు తెలిసింది. దీంతో అవినీతి వ్యవహారాలకు పాల్పడిన వారు వాటిని కప్పి పుచ్చుకునేందుకు, వాటి నుంచి బయటపడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రూ.4.45 లక్షలు సునీల్ కాజేశాడని పీడీ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేయగా.. అతను ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించినట్లు సమాచారం. అయితే సునీల్‌పై పీడీ మరికొన్ని కేసులు పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. కార్యాలయంలో కంప్యూటర్లు పోయాయని మరోసారి కేసు పెట్టాలని పోలీసులపై పీడీ ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. ఆధారాలు చూపాలని, కంప్యూటర్‌లకు తనకు సంబంధం ఏమిటని సునీల్ ప్రశ్నించడంతో పీడీ వెనక్కు తగ్గినట్లు సమాచారం. మరోవైపు మెప్మాను గాడిన పెట్టడంపై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రత్యేక దృష్టి సారించారు. గత ప్రభుత్వ హయాంలోనూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంజూరైన రుణాలు, బోగస్ రుణాలపై ఆయన విజిలెన్స్ విచారణ కోరారు. దీంతో మెప్మా కార్యాలయంలో కలవరం మొదలైంది.

మెప్మా గాడిన పడేనా?

గత వైసీపీ హయాం నుంచి మెప్మాలో బోగస్ గ్రూపుల బాగోతం మొదలైంది. నేటికీ అది కొనసాగుతోంది. దీంతో పొదుపు సభ్యులకు తీరని నష్టం వాటిల్లుతోంది. వారి పేరుతో రుణాలు పొందిన వారు దర్జాగా ఉంటున్నారు. ఏమీ తెలియని వారికి రూ.లక్షలు బకాయి ఉన్నాయంటూ బ్యాంకుల నుంచి నోటీసులు వస్తుండటంతో బాధితులు బోరుమంటున్నారు. విజిలెన్స్ విచారణతోనైనా వాస్తవాలు వెలుగులోకి వస్తే తమకు న్యాయం జరుగుతుందని బాధిత పొదుపు సభ్యులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ఎలాంటి అవినీతీ చోటుచేసుకోలేదు

– పి.శ్రీహరి, మెప్మా పీడీమెప్మాలో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. తాను బాధ్యతలు తీసుకోకముందు బోగస్ గ్రూపులను సృష్టించి రుణాలు తీసుకున్న కొందరు ఆర్పీలను అప్పట్లోనే తొలగించారు. మరలా ఇటీవల కాలంలో కొందరు బోగస్ గ్రూపులు సృష్టించారని నా దృష్టికి వచ్చింది. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నేనే స్వయంగా ఎస్పీకి లేఖ రాశా. కొందరు ఆర్పీల వద్ద నుంచి నేను డబ్బులు తీసుకున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. పొదుపు మహిళలకు రుణాలు మంజూరు చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందిస్తున్నాం.ఎంతటివారైనా వదిలేది లేదు : ఎమ్మెల్యే దామచర్లమెప్మాలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలలో బాధ్యులు ఎంతటివారైనా వదిలేది లేదని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. పట్టణ పొదుపు మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం అనేక రకాలుగా రుణాలు అందించి ఆదుకుంటున్నదన్నారు. వాటిని కొందరు స్వప్రయోజనాలకు వాడుకుంటూ అర్హులైన లబ్దిదారులను ఇబ్బందులు పెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. దీనిపై తాను స్వయంగా మంత్రి నారాయణను కలిసి విజిలెన్స్ విచారణ కోరినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంజూరు చేసిన రుణాలపై పూర్తి సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు.

# గోకవరంలో వైసీపీ శ్రేణుల కోటి సంతకాల సేకరణ

## ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో



**నమస్తే హైదరాబాద్ :** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రివర్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ అదేశాలు మేరకు ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ గోకవరం సంజీవయ్య నగర్ లో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలని మాను కునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దాసరి చినబాబు, వైసీపీ నాయకులు సుంకర వెంకట రమణ,జిల్లా వైస్సార్ సీపీ టి.యూ.సి.విభాగం ఉపాధ్యక్షులు నారాలశెట్టి నరసయ్య,జిల్లా వైస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం సెక్రటరీ అంబటి అబ్రహం, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ విభాగం సెక్రటరీ తోలేటి రాంప్రసాద్,గోకవరం మండల వైస్సార్ సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు బిజ్జి రాజు, గోకవరం టౌన్ ఉపాధ్యక్షులు మచ్చ మురళి,వీర్ల వెంకటేశ్వరరావు,గోకవరం వైస్సార్ సీపీ టౌన్ అధ్యక్షులు బాడితబోయిన చిన్న,గోకవరం మండల కమిటీ వైస్సార్ సీపీ ఎడ్యుక్యూటి మెంబర్ నందూరి బుజ్జి,యువజన విభాగం అధ్యక్షు బొర్రా శేఖర్,మండల వైస్సార్ సీపీ సెక్రటరీ బొడ్డపాటి వీరచంద్రం నాగేంద్రుడు,మహిళలు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి





## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల చక్రద్వారా బంధంలో ఘనంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :**. రాజానగరం మండలం శ్రీ చక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం వద్ద గురువారం రాత్రి లక్ష దీపోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. కమిటీ వారి ఆహ్వాన మేరకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలయంలో స్వామి వారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా జీవించాలని సూచించారు. ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, దేశాల నరేష్, మండే గౌతమ్, నందూరి దుర్గారావు, రాంబాబు, కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...

# బిఎల్వోలు,విఆర్వోలు త్వరగా ఓటర్ లిస్టు మ్యాపింగ్ చేయాలి. తహసిల్దార్ కరుణ్ కుమార్.

**నమస్తే హైదరాబాద్ :**. పల్నాడు జిల్లా,దుర్గి మండలం తాహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలకు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వీఆర్వోలకు బి.ఎల్.ఓ లకు ఓటర్ లిస్టు ఎలా మ్యాపింగ్ చేయాలో తాహసిల్దార్ కరుణ్ కుమార్ శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం 22 శాతం మాత్రమే మ్యాపింగ్ జరిగిందన్నారు.పల్నాడు జిల్లాలో మనం వెనకబడి ఉన్నామన్నారు. త్వరలో ఫ్యామిలీ మ్యాపింగ్ 90 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.ఫ్యామిలీ మ్యాపింగ్ ఎలా చేయాలో బి.ఎల్.ఓ లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బిఎల్వోలు,విఆర్వోలు పాల్గొన్నారు.



# రామవరం లో "ధర్మో రక్షితి రక్షితః" సినిమా టీమ్



**నమస్తే హైదరాబాద్ :**. ధర్మో రక్షితి రక్షితః సినిమా యూనిట్ టీం శుక్రవారం రామవరం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బాపనమ్మ తల్లి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దర్శకులు కట్టా శ్రీకర ప్రసాద్, కన్నడ నటి చైత్రా శివన్న, చిత్ర నిర్మాతల్లో ఒకరైన ప్రసాద్ తదితరులు అమ్మవారి దర్శించుకున్నారు వీరికి ఆలయ కమిటీ తరపున సబ్బెళ్ళ శ్రీనివాస రెడ్డి(బొచ్చు శ్రీను), సబ్బెళ్ళ తిరపారెడ్డిలు స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించారు ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కట్టా శ్రీకర్ ప్రసాద్ మాట్లాడుతూ రామవరం గ్రామ దేవత బాపనమ్మ తల్లి వారి దర్శించుకుంటే మంచి జరుగుతుందని సన్నితుల ద్వారా విని ఈరోజు దర్శించుకున్నామని, "ధర్మో రక్షితి రక్షితః" చిత్రం లోజగపతిబాబు, రావు రమేష్, బ్రహ్మాజీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారని ఈ చిత్రం చివరి షెడ్యూల్‌ను ఈ నెలలో పూర్తి చేసి, జనవరి%–ఫిబ్రవరిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు

## ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల ను పట్టించుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది వారి హక్కుల సాధనకై నవంబర్ 24, డిసెంబర్ 10 తేదీన చలో కలెక్టర్ కార్యాలయం, రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో పాల్గొనుటకు సామూహిక సెలవు కొరకు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారులకు నోటీసులు ఇస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు . ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కులను కాపాడాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారన్నారు.

# పెదపూడి మండల వైసీపీ విభాగాల నియామకం.

**నమస్తే హైదరాబాద్ :**అనపర్తి నియోజకవర్గం, పెదపూడ మండల అనుబంధ విభాగాల నియామకాలు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదేశాలతో జరిగాయి.పెదపూడి మండల ఎస్సీ సెల్ అనుబంధ విభాగ అధ్యక్షుడిగా సుందరపల్లి వీరభద్రరావు నియమితులయ్యారు.

పెదపూడి మండల పంచాయతీ రాజ్ అనుబంధ విభాగ అధ్యక్షుడిగా అద్దంకి సీతారామయ్య నియమితులయ్యారు.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం, పెదపూడి మండల వైయస్ఆర్సీపీ నేతలు అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిశారు.అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సుందరపల్లి వీరభద్రరావు ని, అద్దంకి సీతారామయ్య ని అభినందించి, దుస్సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అద్దంకి ముక్తేశ్వరావు(పార్టీ రాష్ట్ర కార్యదర్శి(పార్లమెంట్)), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి),సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు )(అనపర్తి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), గుత్తుల రమణ(పెదపూడి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్), మండా రాజా రెడ్డి(వైయస్ఆర్సీపీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ), నాగుమళ్ళ వీరభద్రరావు(వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి), సాంబత్తుల చంటి (అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు), కేత తులసి శ్రీనివాస్ (ఎంపీపీ),



పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ (జడ్పీటీసీ సభ్యులు), కర్రెడ్ల వెంకన్న బాబు (వైస్ ఎంపీపీ), కోసూరి వాసు (వేండ్ర గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు),మేడపాటి తాతరెడ్డి (మామిడాడ గ్రామ వైయస్ఆర్సీపీ కన్వీనర్), రాయుడు రాఘవ, కొల్లు పెద్దకాపు తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారిని అభినందించారు.

## కూటమి ప్రభుత్వం మోసం కవల పిల్లలని ఎద్దేవా చేసిన రోజా



**నమస్తే హైదరాబాద్ :**కూటమి ప్రభుత్వం, మోసం రెండూ కవల పిల్లల్లా మారిపోయాయని, అన్నం పెట్టే రైతులను చంద్రబాబు సర్కారు దారుణంగా మోసం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శించారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల సుమారు 45 వేల మంది రైతులు రూ.180 కోట్లు నష్టపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు.అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ సీఎం జగన్ వారిని ఆదుకునేందుకు పర్యటనకు సిద్ధమయ్యారని రోజా గుర్తుచేశారు. దీంతో భయపడిన కూటమి ప్రభుత్వం, హడావుడిగా 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించిందని పేర్కొన్నారు. అప్పుడు కిలో మామిడికి ప్రభుత్వం రూ.4, ఫ్యాక్టరీలు రూ.8 కలిపి మొత్తం రూ.12 చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.నెలలు గడిచాక, రైతు సంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం తన వాటా రూ.180 కోట్లు విడుదల చేసిందని, కానీ ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.360 కోట్లు మాత్రం ఇప్పటికీ చెల్లించలేదని రోజా విమర్శించారు. పైగా, ఫ్యాక్టరీ యాజమాన్యాలు హామీ ఇచ్చినట్లు కిలోకు రూ.8 బదులుగా, కేవలం రూ.3 నుంచి రూ.4 మాత్రమే చెల్లిస్తున్నాయని రైతులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఫ్యాక్టరీల నుంచి రైతులకు కిలోకు రూ.8 చొప్పున రావాల్సిన రూ.360 కోట్లను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని రోజా స్పష్టం చేశారు.

## రివ్యూ మీటింగ్ లో సహచరులతో కలిసి పాల్గొన్న తెనాలి శ్రావణ్ కుమార్




**నమస్తే హైదరాబాద్ :** కడప కలెక్టరేట్ లో పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ (పియుసి) చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన జరిగిన రివ్యూ సమావేశంలో సహచర కమిటీ



సభ్యులతో కలిసి పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

## నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** నారా లోకేష్ ని కలిసి తాను నూతనంగా తలపెట్టిన 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమం గురించి శుక్రవారం వివరించి లోకేష్ సూచనలు, సలహాలు తీసుకొని అనంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## ఇలవర (నేతివారిపాలెం) గ్రామం వద్ద గోతులమయమైన ఆర్అండ్బీ రోడ్డు

**జిల్లాలో ధ్వంసమైన రోడ్లు**
**మొంథా తుఫాన్తో ఘోరంగా పరిస్థితి**
**అనేక ప్రాంతాల్లో గుంతలమయం**
**గ్రామీణ రోడ్లే కాక ప్రధాన రహదారుల పరిస్థితీ అంతే**
**అవస్థలు పడుతున్న వాహనదారులు**




**నమస్తే హైదరాబాద్ :**ఒంగోలు, నవంబరు 21 జిల్లాలో రహదారులు దారుణంగా తయారయ్యాయి. ఎటుచూసినా గుంతలతో వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ప్రధానంగా గ్రామీణ రోడ్లు పూర్తిగా నామరూపాల్లేకుండా పోయాయి. పంచాయతీరాజ్, ఆర్అండ్బీ రోడ్ల పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉంది. జిల్లాలో ఆర్అండ్బీ శాఖ పరిధిలో మూడు డివిజన్లు, తొమ్మిది సబ్ డివిజన్లు ఉన్నాయి. వాటి పరిధిలోకి మొత్తం 2,684 కి.మీ రహదారులు వస్తాయి. అత్యధికంగా గిద్దలూరు నియోజకవర్గంలో 580 కి.మీ ఉ ండగా దర్శిలో 474.22 కి.మీ, కనిగిరిలో 405.90 కి.మీ ఉన్నాయి. ఇక పంచాయ తీరాజ్ శాఖ పరిధిలో 5,554 కి.మీ రహదారులు ఉన్నాయి. ఇవికాక జాతీయ రహదారుల పరిధిలో పలు కీలక రోడ్లు ఉన్నాయి. కాగా కేంద్రప్రభుత్వ ఆధీనం లోని జాతీయ రహదారులలో అక్కడక్కడా కొద్దిమేర తప్ప అత్యధికభాగం బాగానే ఉండగా ఆర్అండ్బీ శాఖ పరిధిలోని రోడ్ల పరిస్థితి దారుణంగా తయారైంది. గత వైసీపీ ప్రభుత్వం ఆ శాఖను నిర్లక్ష్యం చేసి రోడ్ల నిర్వహణను గాలికొదిలేసింది. దీంతో జిల్లాలోని అనేక ఆర్అండ్బీ రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి.

ప్రజాప్రభుత్వం రాగానే మరమ్మతులు

ఆ పరిస్థితిని గుర్తించిన ప్రజా ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రోడ్ల పథకం పేరుతో ప్రధాన రహదారు లకు మరమ్మతులు చేయించింది. జిల్లాలో ఆర్అండ్బీ పరిధిలో ఉన్న 2,684 కి.మీ రహదారులలో దాదాపు 2,020 కి.మీ దెబ్బతిన్నట్లు గుర్తించి అందులో తక్షణ అవసరంగా భావించిన 1,453 కి.మీ రోడ్లకు రూ.13.76 కోట్లతో తొలి విడత అలాగే మరో 5,66.86 కి.మీ. రూ.11.40 కోట్లతో మరమ్మతులు గత ఏడాది అక్టోబరు నుంచి డిసెంబరు వరకు చేయించారు. మంజూరు చేసిన పనులలో 90శాతం పూర్తయ్యాయి. అలాగే పంచాయతీరాజ్శాఖ పరిధిలోనూ సుమారు రూ.37.99 కోట్లతో 70 పనులు చేపట్టారు. దీంతో గత ఏడాది నుంచి కొంతమేర రోడ్లపై ప్రయాణానికి ఇబ్బంది లేకుండా సాగుతోంది.

దెబ్బతీసిన మొంథా తుఫాన్

ఇటీవల జిల్లాను ముంచెత్తిన మొంథా తుఫాన్ రోడ్లను ధ్వంసం చేసింది. అత్యధిక శాతం గండ్లుపడటం, కోతకు గురికావడంతోపాటు గతుకులు, గోతులమయంగా మారాయి. ఆర్అండ్బీ, పీఆర్ తేడా లేకుండా అన్నిరకాల రోడ్లు అలా దెబ్బతినగా తుఫాన్ ప్రభావంతో అక్కడక్కడ జాతీయరహదారులకు సైతం నష్టం వాటిల్లింది.

మరోవైపు అనేక రోడ్లపై ఉన్న కల్వర్టులు, చిన్న చిన్న వంతెనలు సైతం ధ్వంసమయ్యాయి. అధికారుల అంచనా ప్రకారం మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో సుమారు రూ.180.66 కోట్ల మేర ఆర్అండ్బీ, రూ. 70.41 కోట్ల మేర పీఆర్ వెరసి దాదాపు రూ.251.76 కోట్ల మేర రోడ్లకు నష్టం వాటిల్లింది. ఆ ప్రభావం ప్రస్తుతం రహదారులపై ప్రయాణిస్తున్న వారు అనుభవిస్తున్నారు. పలు రోడ్లపై వాహనచోదకులు ముందుకు పోలేక అల్లాడుతున్నారు. సాధారణంగా పావుగంటలో ప్రయాణించే దూరం ప్రస్తుతం గంట పడుతున్న పరిస్థితి పలు చోట్ల కనిపిస్తోంది. అంతేకాక వాహనాలు ధ్వంసమవుతున్నాయి.

మరమ్మతులు చేసినవీ పాడయ్యాయి ఆయాప్రాంతాలలో పరిశీలిస్తే.. వైపాలెం నుంచి త్రిపురాంతకం వెళ్లే రోడ్డు, దోర్నాల నుంచి ఆత్మకూరు నల్లమల అటవీ ప్రాంతంలో నుంచి వెళ్లే రోడ్డు, మార్కాపురం నుంచి తర్లుపాడు వెళ్లే రోడ్డు, బేస్తవారపేట నుంచి కోనపల్లి వెళ్ళే రోడ్డు అధ్వానంగా తయారయ్యాయి. కడప- విజయవాడలో పోరుమామిళ్ల నుంచి తాటిచెర్ల మోటు వరకు, టంగుటూరు-పొదిలి రోడ్డులో మర్రిపూడి వద్ద అలాగే పెట్లూరు వద్ద కొన్ని కి.మీ, వెల్లంపల్లి- తాళ్లూరు రోడ్డులో శివరాంపురం ప్రాంతం వద్ద దర్శి నుంచి అద్దంకి వెళ్లే రోడ్డులో చిలకలేరు ప్రాంతంలో, ఒంగోలు-చీరాల జాతీయ రహదారిపై త్రోవగుంట నుంచి ఉప్పుగుండూరు వరకు, ఒంగోలు- పొదిలి రోడ్డులో గ్రానైట్ క్వారీల ప్రాంతం, ఎస్ఎన్పాడు- కొండపి మార్గంలో మద్దులూరు ప్రాంతంలో, ఒంగోలు-కొత్తపట్నం రోడ్డు, కనిగిరి -వేములపాడు రోడ్డు కంకర లేచిపోయి మట్టిరోడ్డును తలపిస్తోంది. ఇలా జిల్లాలో ఏ ప్రాంతంలో చూసినా రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇక గ్రామీణ రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వివిధ మండల కేంద్రాల మధ్య అలాగే ఉన్నాయి. పలు రోడ్లకు మరమ్మతులు చేపట్టినా తుఫాన్తో కురిసిన భారీవర్షాలతో తిరిగి దెబ్బతిన్నట్లు చెప్తున్నారు. ఇక కొన్నిరోడ్లను ప్రభుత్వం ఇటీవల మంజూరుచేయగా వాటిని చేపట్టాల్సి ఉంది. ఈ పరిస్థితిపై ప్రభుత్వం దృష్టిసారించాలని ప్రజానీకం కోరుతోంది.

## నవ అహోబిల లక్ష్మి నరసింహా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు.



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని కొత్తపేట వద్ద వెలసిన నవ అహోబిల లక్ష్మి నరసింహ స్వామికి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చనలు. నిర్వహించి, రకరకాల పూలతో అలంకరించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అలయ కమిటీ వారు అందజేయడం జరిగింది.

## ఒకే ఒక ఫోన్ కాల్.. విద్యార్థి అడుగులు కాలేజీ వైపు భాను మాగులూరి




**నమస్తే హైదరాబాద్ :** అమరావతి మండలంలో గల లేమల్లె గ్రామం.. పేద కుటుంబం, చలమల దేవేంద్రసాయి (ఎస్టి సామాజిక వర్గం).. ఐటిఐ చదువుతూ . ఇంట్లో తీవ్ర ఆర్థిక ఇబ్బంది వలన చదువు మాని .. ఏం చేయాలో పాలుపోని స్థితిలో జీవనోపాధి కోసం పొలం పనులకు వెళ్తున్నాడు.. ఈ పరిస్థితుల మధ్య అధ్యాపకుడు బుజ్జిబాబు చేసిన ఒక ఫోన్ కాల్.. ఒకే ఒక ఫోన్ కాల్. మాగులూరి ఫౌండేషన్ అందించిన సహకారం రెండు రోజుల్లో విద్యార్థి, వారి తల్లి దండ్రులతో మాట్లాడి పొలం వెళ్లే విద్యార్థి అడుగులను కాలేజి వైపు నడిపించింది. గ్రామీణ పేద రైతు కుటుంబాలలో ఉంటున్న ఆర్థిక ఇబ్బందులకు చిన్నారుల విద్యా జీవితాలను చిదిమేస్తున్నాయి.. విజ్ఞానంతో వికసించాల్సిన విద్యార్థుల మేధస్సు ఆదిలోనే కేవలం డబ్బు లేక జీవనోపాధి వెదుక్కుంటుంది. పేద కుటుంబాలలో, గ్రామాలలో ఒక్కో విద్యార్థిది ఒక్కో కన్నీటి కథ. ఉన్న అరా కొర సంపాదనతో చదువుతూ కొందరు, అవీ అందక చదువు మానుకుంటున్న ఇంకొందరు.

# సినిమా



## ఫ్యాన్స్‌కు పూనకాలే..!

నటసింహం నందమూరి బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ అఖండ 2. బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. గతంలో ఈ ఇద్దరి కాంబినేషన్ లో వచ్చిన అఖండ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ మూవీపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. కొన్ని నెలలుగా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్ సినిమా పై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలు క్రియేట్ చేసింది.ఇందులో బాలయ్య లుక్స్.. విజువల్స్ ఊరమాస్. ఒక్కో షాట్ గూస్ బంప్స్. నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబో అంటే ఈమాత్రం ఉండాల్సిందే అన్నట్లుగా కనిపించింది. ఇందులో మరోసారి బాలయ్య నట విశ్వరూపం చూపించేశారు. అలాగే డైలాగ్స్ మాములుగా లేవు.. థియేటర్స్ లో ఈ డైలాగ్స్ కు ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయం.అఖండ 2లో హీరోయిన్ గా సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఇప్పటికే విడుదలైన జాజికాయ సాంగ్ లో సంయుక్త తన అందాలతో ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో బాలయ్య డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడు. అలాగే హీరో ఆది పినిశెట్టి సైతం పవర్ ఫుల్ పాత్రలో నటించనున్నాడు. ఇక అఖండ 2 సినిమాను పాన్ ఇండియా వైడ్ గా విడుదల చేస్తున్నారు. తమన్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ మరోసారి థియేటర్స్ లో బ్లాస్ట్ అవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. మీరు కూడా ఈ పవర్ ఫుల్ ట్రైలర్ పై ఓ లుక్కేయండి.





## తెలిస్తే వెంటనే మొదలుపెట్టేస్తారు..!

చలికాలం మొదలైందంటే మార్కెట్ నిండా రకరకాల పండ్లు, కూరగాయలు విస్తృతంగా కనిపిస్తాయి. సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు ప్రజలు అన్ని రకాల పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌ని మన ఆహారంలో చేర్చుకోవడానికి ఇది మంచి సమయం. ఆయుర్వేదం ప్రకారం ఈ సీజన్‌లో జఠరాగ్ని చాలా బలంగా ఉంటుంది. దీని వలన బరువైన ఆహారాలు కూడా సులభంగా జీర్ణమవుతాయి. అందువల్ల శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా, శక్తివంతంగా ఉంచడానికి సహాయపడే డ్రైఫ్రూట్స్‌ని ఎక్కువగా తినాలని నిపుణులు చెబుతున్నారు. ఈ సూపర్‌ఫుడ్‌లలో ఒకటి ఖర్జూరం. శీతాకాలంలో ఎండు ఖర్జూరం, పాలు కలిపి రాత్రి తీసుకుంటే లెక్కలేనన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం%ౌ%చిన్నగా కనిపించే ఖర్జూరం రుచిలో చాలా తియ్యగా ఉంటుంది. శక్తి, పోషకాలు, ఔషధ గుణాలకు నిలయం. ఆయుర్వేదంలో ఖర్జూరాలు ఒక టానిక్‌గా పరిగణిస్తారు. ఎందుకంటే అవి శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, శక్తిని అందించడానికి, బలహీనతను దూరం చేయడానికి సహాయపడతాయి. శీతాకాలంలో ఖర్జూరం తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఖర్జూరం తినడం గుండెకు మేలు చేస్తుంది. ఖర్జూరంలో పొటాషియం, ఇనుము పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అవి గుండె సరిగ్గా పనిచేయడానికి సహాయపడటం వలన అధిక రక్తపోటును కూడా నివారిస్తాయి. చిన్న ఖర్జూరం మెదడుకు కూడా మేలు చేస్తుంది. వీటిని తినడం వల్ల నరాలు బలపడతాయి. వాటిలో ఉండే మెగ్నీషియం, భాస్వరం మెదడు ఒత్తిడిని తగ్గిస్తాయి.ప్రతిరోజూ ఖర్జూరాన్ని తినవచ్చు. ఇది బలహీనత, అలసటను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఖర్జూరాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. వృద్ధులకు, ఖర్జూరాన్ని తినడం అమృతం లాంటిది. కావాలనుకుంటే, ఖర్జూరాన్ని రుబ్బి పాలలో మరిగించి వృద్ధులకు కూడా ఇవ్వవచ్చు. ఇది ఆర్థరైటిస్ నొప్పి నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఇది చర్, జుట్టుకు, రక్త శుద్ధికి, పాలిచ్చే మహిళలకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఎలా తినాలి :

దీనికోసం 2 నుంచి 3 ఎండు ఖర్జూరాలు, ఒక గ్లాసు పాలు ఉంటే సరిపోతుంది. ఇప్పుడు, ఒక పాత్రలో పాలు మరిగించుకోవాలి. ఈ పాలలో ఖర్జూరాలు కూడా వేసి మరిగించాలి. పాలు కొద్దిగా చిక్కగా, ఖర్జూరాలు మెత్తబడిన తర్వాత తాగేయొచ్చు. రాత్రిపూట ఈ పాలు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు ఖర్జూరాలతో పాటు పాలలో మఖానా కూడా వేసుకోవచ్చు.



## మీకూ శీతాకాలంలో జుట్టు రాలుతుందా?

నేటి కాలంలో జుట్టు రాలడం సాధారణ సమస్యగా మారింది. కాలుష్యం, రసాయనాలతో కూడి జుట్టు ఉత్పత్తుల అధిక వినియోగం, ఒత్తిడి, ఆహారం, జీవనశైలి వంటివి ఇందుకు ప్రధాన కారణాలు. ఇటువంటి పరిస్థితిలో జుట్టు సంరక్షణపై మీరు కొంచెం శ్రద్ధ తీసుకోవాలి. అయితే చాలా మంది ఈ సమస్య నుంచి బయటపడటానికి ఖరీదైన చికిత్సలను ఆశ్రయిస్తుంటారు. బదులుగా ఆరోగ్యకరమైన జుట్టు కోసం ఈ కింది కొన్ని జుట్టు సంరక్షణ చిట్కాలను పాటిస్తే సమస్య చిటికెలో మాయం అవుతుంది. ఫలితంగా 90% జుట్టు రాలడం సమస్య పరిష్కరించబడుతుంది. కాబట్టి జుట్టు రాలడం సమస్యకు వీడ్కోలు చెప్పడానికి ఏమేం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..జుట్టు రాలడం తగ్గాలంటే ఏం చేయాలి?

ఆయిల్ మసాజ్

చాలా మంది జుట్టుకు నూనె రాసుకోరు. ఇది మీరు చేస్తున్న పెద్ద తప్పు. మొక్కలకు నీళ్ళు పోసినట్లే జుట్టుకు కూడా నూనె రాసి మసాజ్ చేయాలి. ఇది మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. మీరు వారానికి కనీసం మూడు రోజులు జుట్టుకు నూనె రాసి మసాజ్ చేయాలి. ఇది జుట్టు ఒత్తుగా పెరగడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

రెండు నుంచి మూడు రోజులకోసారి తల స్నానం

కొంతమంది జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ తల స్నానం చేస్తారు. బదులుగా వారానికి 2 లేదా 3 సార్లు తల స్నానం చేస్తే సరిపోతుంది. తల స్నానం చేయడానికి కనీసం అరగంట ముందు మీ జుట్టుకు నూనె రాసుకోవాలి. ఇది తల చర్మం ఎండిపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. తల చర్మం పొడిగా ఉంటే మీ జుట్టు బలహీనంగా మారుతుంది. త్వరగా రాలిపోతుంది. కాబట్టి మీ జుట్టుకు పోషణ అందివ్వండి. నూనె రాసిన ఓ గంట తర్వాత స్నానం చేస్తే సరిపోతుంది. స్నానానికి గోరువెచ్చని నీటిని వాడాలి. అధిక వేడి లేదా చల్లటి నీటిని వాడకపోవడమే మంచిది. అలాగే తల స్నానానికి తేలికపాటి సల్ఫేట్ లేని షాంపూలను ఉపయోగించాలి.

సరైన పోషకాహారం తీసుకోవాలి

జుట్టు ఆరోగ్యానికి బయటి నుంచి మీ జుట్టుకు పోషణ ఎంత ముఖ్యమో, లోపలి నుంచి కూడా పోషణ ఇవ్వడం అంతే ముఖ్యం. దీని కోసం మీరు గుడ్లు, వాల్‌నట్‌లు, బాదం, జీడిపప్పు, పాలకూర, క్యారెట్లు, చేపలు వంటి పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలి. ఇవన్నీ మీ జుట్టును లోపలి నుంచి బలోపేతం

## రంగంలోకి ఓటమెరుగని ప్లేయర్..

భారత్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌ల కోసం దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తమ జట్లను శుక్రవారం ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. రాబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టెంబా బావుమాకెప్టెన్‌గా వ్యవహరించనుండగా, డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఎయిడెన్ మార్క్రమ్ నాయకత్వం వహించనున్నాడు. రబాడా దూరం..

దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడా పక్కటెముకల గాయం కారణంగా ఈ సిరీస్‌లకు దూరమయ్యాడు. టెస్ట్ సిరీస్ సమయంలో తగిలిన గాయం నుంచి కోలుకునేందుకు అతను స్వదేశానికి తిరిగి వెళ్లనున్నాడు.

ఇటీవల వన్డే రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న సీనియర్ వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ రెండు జట్లలోనూ చోటు దక్కించుకున్నాడు. పాకిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో అతను అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. గత ఏడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ ఆడని పేసర్ అన్రిచ్ నార్జే (%ూఅతీఅఎష్ట్ర చీశీతీయవ%), టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. సీనియర్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ కూడా వైట్-బాల్ జట్లలోకి తిరిగి వచ్చాడు.

షెడ్యూల్:

వన్డే సిరీస్: నవంబర్ 30 నుంచి డిసెంబర్ 6 వరకు.

టీ20 సిరీస్: డిసెంబర్ 9 నుంచి ప్రారంభం.

దక్షిణాఫ్రికా వన్డే జట్టు: టెంబా బావుమా (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్మాన్, మాథ్యూ బ్రీట్జ్‌కే, డెవాల్డ్ బ్రెవిస్, నాంద్రే బర్గర్, క్వింటన్ డికాక్, టోనీ డి జోర్జి, రూబిన్ హెర్మన్, మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, ఎయిడెన్ మార్క్రమ్, లుంగి ఎంగిడి, ర్యాన్ రికెల్టన్, ప్రేనెలన్ సుబ్రయన్.

దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఎయిడెన్ మార్క్రమ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్మాన్, కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, క్వింటన్ డికాక్, టోనీ డి జోర్జి, డోనోవన్ ఫెర్రేరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, జార్జ్ లిండే, కేశవ్ మహారాజ్, క్వెనా మఫాకా, డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, అన్రిచ్ నార్జే, ట్రిస్టన్ స్టబ్స్.



## ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025: భారత్ సెమీఫైనల్‌లో పరాజయం – టోర్నమెంట్ ముగింపు

మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025లో భారత్ జట్టు టోర్నమెంట్ నుంచి అవుట్ అయింది. శుక్రవారం బంగ్లాదేశ్ ఎ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్‌లో టీమిండియా సూపర్ ఓవర్‌లో ఓడిపోయింది.మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు 194 పరుగులు చేసింది. గెలుపు కోసం బరిలోకి దిగిన టీమిండియా కూడా 20 ఓవర్లలో అదే స్కోరు సాధించింది. కాబట్టి మ్యాచ్ టై అయ్యింది. అయితే సూపర్ ఓవర్‌లో భారత్ ఒక్క పరుగు కూడా సాధించలేకపోయింది. బంగ్లాదేశ్ జట్టు ఫస్ట్ బౌలర్ వైడ్ ద్వారా ఒక్క పరుగు సాధించి ఫైనల్‌కు చేరింది.దోహా వెస్ట్ ఎండ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హబీబుర్ రెహమాన్ 46 బంతుల్లో 65 పరుగులు చేసి బంగ్లాదేశ్ జట్టుకు అద్భుతమైన ఆరంభం ఇచ్చాడు. జీషాన్ ఆలం 14 బంతుల్లో 26 పరుగులు చేసి జట్టుకు మద్దతు అందించాడు. 16.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి బంగ్లాదేశ్ స్కోరు 130 వరకు మాత్రమే చేరింది. ఆ తర్వాత ఎస్.ఎం. మెహ్రూబ్ హసన్ 18 బంతుల్లో 48 పరుగులు చేసి స్కోరు 194కి పెంచాడు. టీమిండియా తరఫున గుర్జపానీత్ సింగ్ రెండు వికెట్లు తీసుకున్నాడు, స్పిన్నర్ సుయాష్ శర్మ ఒక వికెట్ తీశాడు.భారత జట్టు వైభవ్ సూర్యవంశీ, ప్రియాంష్ ఆర్యలు అద్భుతమైన ఆరంభం ఇచ్చారు. వైభవ్ మొదటి ఓవర్లో 19 పరుగులు చేసి జట్టుకు బలమైన ప్రారంభం ఇచ్చాడు. ప్రియాంష్ 44 పరుగులు చేసి జట్టును 98 పరుగులకు చేరవేసాడు. కెప్టెన్ జితేష్ శర్మ, నెహాల్ వధేరా జంటగా స్కోరు 150కి పెంచారు. చివరి ఓవర్‌లో గెలుపు కోసం 16 పరుగులు కావాల్సి వచ్చింది. అశుతోష్ శర్మ ఒక సిక్స్, ఒక ఫోర్ కొట్టి జట్టుకు 4 పరుగులు చేర్చాడు, కానీ తర్వాత బౌల్డ్ అయ్యాడు.మ్యాచ్ చివరి బంతికి భారత్ జట్టు రెండు పరుగులు కావాల్సి ఉంది. హర్ష్ దుబే ఫీల్డర్ వైపు షాట్ ఆడినా రెండు పరుగులు మాత్రమే వచ్చాయి. రనౌట్ ప్రయత్నం తప్పిపోయింది, భారత్ మూడో పరుగు పూర్తి చేసి మ్యాచ్‌ను టై చేయించింది.తర్వాత జరిగిన సూపర్ ఓవర్‌లో భారత్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. జితేష్ శర్మ మొదటి బంతికే బౌల్డ్ అయ్యాడు, అశుతోష్ రెండో బంతికే క్యాచ్ ఇచ్చాడు. భారత్ ఒక్క పరుగు కూడా సాధించలేకపోయింది. బంగ్లాదేశ్ జట్టు ఒకే ఒక్క పరుగు అవసరమని, అది ఫస్ట్ బౌల్ వైడ్ ద్వారా సాధించి ఫైనల్‌లోకి చేరింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..